W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

5-9-2025








## కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్‌ను కలిసి మంత్రి తుమ్మల

ఢిల్లీ పర్యటనలో ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 110 కోట్ల రూపాయల మంజూరు చేయాలని విజప్తి చేశారు.

05



04

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల ప్రదానంలో పినపాక ఎమ్మెల్యే పాయం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. గురువారం జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక పథకమని, అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు.



08

## గ్రామస్థాయికి చేరిన రెవెన్యూ విప్లవం

- జీపీవో నియామకాలతో రైతులకు నూతన ఆశలు
- ఎన్నికల హామీ సాకారం ..సేవల పునరుద్ధరణ
- సర్వే బలోపేతం -భూమి సమస్యలకు పరిష్కారం
- పారదర్శక పాలన వైపు గ్రామ పాలనా దిశ

ప్రజాస్వామ్యంలో ఇచ్చిన హామీని నెరవేర్చడం ఒక ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన కర్తవ్యం. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కేవలం రాజకీయ పద్ధతులుగా కాకుండా, పాలనలో నిజాయితీకి, ప్రజల నమ్మకానికి కొలమానాలుగా నిలుస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటి గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలను అందించడం. భూమి సం బంధిత సమస్యలు, సర్వేలు, రిజిస్ట్రేషన్లు, వివాద పరిష్కారాలు వంటి కీలక అంశాలు ఎన్నాళ్లుగానో గ్రామీణ ప్రజలకు తలనొప్పిగా మారాయి.



09 ఖమ్మం, మహా

# శోభాయాత్రలతో ఖమ్మం కళకళ

- రంగంలోకి పోలీస్ కమిషనర్ సునీల్ దత్
- 500 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు
- విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు
- ఏడు వందల గణేష్ విగ్రహాలు రెండు ప్రాంతాలలో నిమజ్జనం



గణపతి బప్పా మోరియా.. అంటూ భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన భక్తులు గణపయ్యను ఘనంగా సాగేనంపేవేళ.. ఈ ప్రక్రియ ఆటంకాలు లేకుండా సాగేందుకు ప్రభుత్వయంత్రాంగం రంగంలోకి దిగింది. గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించి నట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో శనివారం నాడు వాహన దారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు.

# ఈ 13న జాతీయ లోక్ అదాలత్

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా ప్రధాన న్యాయసేవాధికారి రాజగోపాల్ తెలిపారు. ఈనెల 13న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి, న్యాయసేవాధికారులు, న్యాయవాదులు, చిట్‌ఫండ్, బ్యాంకు, బీమా సంస్థల ప్రతినిధులతో  సమావేశం జరిగింది. రాజీ పడదగిన క్రిమినల్, సివిల్, వివాహ, కుటుంబ తగాదాలు, బ్యాంకు, బీమా, చిట్‌ఫండ్ సంబంధిత కేసులను ఈ లోక్ అదాలత్‌లో పరిష్కరించనున్నట్లు ఆయన తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వీలైనంత ఎక్కువగా పరిష్కరించడమే లక్ష్యంగా ముందస్తు లోక్ అదాలత్‌లు కూడా నిర్వహిస్తున్నామని జిల్లా జడ్జి రాజగోపాల్ పేర్కొన్నారు. బీమా సంస్థలు, బ్యాంకులు, చిట్‌ఫండ్ సంస్థల అధికారులు పెండింగ్ కేసుల పరిష్కారానికి ముందుకు రావాలని న్యాయసేవాధికారులు సూచించారు. ఈ లోక్ అదాలత్ ద్వారా పెద్ద సంఖ్యలో కేసులు త్వరితగతిన పరిష్కారం కావచ్చని, ప్రజలకు న్యాయం సులభంగా అందుబాటులోకి వస్తుందని న్యాయవర్గాలు భావిస్తున్నాయి.

# 6న ఉద్యోగుల క్రీడా జట్ల ఎంపికలు

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా యుజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగుల కోసం క్రీడా జట్ల ఎంపికలు ఈనెల 6న జరుగుతున్నాయి. ఈ ఎంపికలు నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరగనున్నాయని జిల్లా డీవైఎస్ఓ టి. సునీల్ రెడ్డి వివరించారు. ఉద్యోగుల క్రీడల్లో అథ్లెటిక్స్, బాస్కెట్‌బాల్, క్రికెట్, చెస్, హాకీ, ఫుట్‌బాల్, కబడ్డీ, క్యారమ్స్, లాన్ టెన్నిస్, బ్యాడ్మింటన్, పవర్ లిఫ్టింగ్, టేబుల్ టెన్నిస్, వాలీబాల్, వెయిట్ లిఫ్టింగ్, రెజ్లింగ్, ఖో–ఖో వంటి విభాగాల్లో ప్రతిభను ఆధారంగా తీసుకొని జట్లను ఎంపిక చేయనున్నారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం దక్కనుందని తెలిపారు. ఉద్యోగులు క్రీడలతో శారీరక దృఢత్వం సాధించడంతో పాటు మానసిక ఉల్లాసం పొందుతారని, ఈ ఎంపికల్లో ఎక్కువ మంది పాల్గొనాలని క్రీడాశాఖ అధికారులు సూచించారు.

# ఓపెన్ స్కూల్ దరఖాస్తులకు 7 వరకు అవకాశం

**ఖమ్మం, మహా:** ఖమ్మం సహకారనగర్ కేంద్రంగా ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో పదో తరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశానికి ఆసక్తి గల విద్యార్థులకు మరో అవకాశం లభించింది. ఈనెల 7వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని అదనపు కలెక్టర్ శ్రీజ, ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ కూరపాటి మంగపతిరావు తెలిపారు. అయితే ఈ గడువులో దరఖాస్తు చేసుకోలేకపోయిన వారు 20వ తేదీ వరకు అపరాధ రుసుముతో దరఖాస్తు చేసుకునే వీలుందని అధికారులు వివరించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు 80084 03522 నంబరులో సంప్రదించాలని ఓపెన్ స్కూల్ సొసైటీ కోరింది.

# బీమా పెంపును స్వాగతీస్తున్నాం

**ఖమ్మం, మహా:** భవన నిర్మాణ కార్మికుల ప్రమాద మరణ బీమా మొత్తాన్ని ఆరు లక్షల నుండి 10 లక్షలకు పెంచిన నిర్ణయాన్ని తెలంగాణ ప్రగతిశీల భవన మరియు ఇతర నిర్మాణ కార్మిక సంఘం (హెచ్74–టి యూ సి ఐ అనుబంధం) స్వాగతించింది. ఈ మేరకు జిల్లా




అధ్యక్షుడు పేరబోయిన ఎంకన్న, ప్రధాన కార్యదర్శి గోస్ పుల్లయ్య హర్షం వ్యక్తం చేశారు. అయితే సహజ మరణ బీమా మొత్తాన్ని కేవలం రెండు లక్షలకు పెంచడాన్ని వారు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. రైతులకు ఐదు లక్షల బీమా ఇచ్చేలా, భవన నిర్మాణ కార్మికులకు కూడా ఐదు లక్షలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. భీమా క్లెయిమ్స్‌ను ప్రైవేట్ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ లిమిటెడ్‌కి అప్పగించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. రెగ్యులర్ ఉద్యోగులను నియమించి, కార్మిక శాఖ ఆధ్వర్యంలోనే క్లెయిమ్స్ పరిష్కరించాలని సంఘం డిమాండ్ చేసింది. లేనిపక్షంలో సంక్షేమ బోర్డు బలహీనపడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.

# 12 వాహనాలు సెప్టెంబర్ 9న వేలం

**ఖమ్మం,మహా:** వివిధ కేసులలో పట్టుబడిన 12 వాహనాలను సెప్టెంబర్ 9న ఉదయం 11.00 గంటలకు ఖమ్మం ఎక్సైజ్ స్టేషన్–1లో వేలం వేస్తున్నట్లు  ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమీషనర్ జి. జనార్ధన్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం వేయు వాహనాలు బజాజ్ ఆటో, హెూండా యాక్టివా, హెూండా సిబి ట్విస్టర్, హీరో హెూండా ప్యాషన్ ప్రో, బజాజ్ పల్సర్, హెూండా షైన్, హెూండా డిఐఓ, టివిఎస్ జూపిటర్, హీరో స్ప్లెండర్ ప్లస్, రాయల్ ఎన్ ఫీల్డ్, హీరో స్ప్లెండర్ ప్రో, బజాజ్ ఆర్ఈ సిఎన్జి ఆటో లు రోడ్డు వర్తి కండిషన్‌లో ఉన్నట్లు తెలిపారు.

# శోభాయాత్ర ఏర్పాట్లపై ఎమ్మెల్యే సమీక్ష

**ఇల్లందు, మహా:** ఇల్లందు పట్టణంలో గణేశ్ నవరాత్రి ఉత్సవాల అనంతరం జరిగే శోభాయాత్ర, నిమజ్జన కార్యక్రమాలు ఎటువంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో పాటు పోలీసు అధికారులు, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశమై నిమజ్జన ఏర్పాట్లపై సమగ్రంగా చర్చించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ ప్రజల భక్తి, ఉత్సాహానికి ఎటువంటి ఆటంకం కలగకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శోభాయాత్ర రూట్ మ్యాప్ స్పష్టంగా ఉండేలా చూడాలని, ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాంతి భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని, ముఖ్యంగా రాత్రివేళల నిమజ్జనానికి అవసరమైన వెలుతురు, భద్రతా కంచెలు, రవాణా సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా



సత్యనారాయణపురం దర్గా సమీపంలోని చెరువులో గణేశ్ నిమజ్జనం జరగనుండగా, అక్కడి ఏర్పాట్లను ఎమ్మెల్యే స్వయంగా పరిశీలించారు. చెరువు పరిసర ప్రాంతాల్లో భద్రతా కంచెలు, రహదారులు, వెలుతురు ఏర్పాట్లు, శానిటేషన్ వంటి అంశాలను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత శాఖలకు సూచించారు. గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు కూడా నిమజ్జన కార్యక్రమంపై కొన్ని సూచనలు చేయగా, వాటిని ఎమ్మెల్యే శ్రద్ధగా విని అధికారులను అమలు చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షా కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోతు రాంబాబు, మున్సిపాలిటీ కమిషనర్ శ్రీకాంత్, డీఎస్పీ చంద్ర భాను, సీఐ తాటిపాముల సురేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వరరావు, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డా డానియల్, ప్రధాన కార్యదర్శి జాఫర్, నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, గందె సదానందం, చెరుకుమల్ల శంకర్, గణేశ్ ఉత్సవ కమిటీ సభ్యులు కొల్లి సంజీవరెడ్డి, శ్రీను తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇల్లందులో గణేశ్ శోభాయాత్ర%–%నిమజ్జన కార్యక్రమాలు భక్తి, ఉత్సాహపూర్వక వాతావరణంలో ఎటువంటి అంతరాయం లేకుండా సజావుగా సాగేందుకు అధికార యంత్రాంగం అన్ని విధాలా సిద్ధమవుతోందని ఎమ్మెల్యే కోరం కనకయ్య పునరుద్ఘాటించారు.

# కుక్కల బారి నుండి కాపాడండి

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలో కుక్కల బారి పెరిగి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి శోభ పేర్కొన్నారు. వీధులంతా తిరుగుతున్న కుక్కలు స్కూలు పిల్లలు, వృద్ధులు, మహిళలకు భయాందోళనలు కలిగిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుక్కల కాట్లకు గురై పదుల సంఖ్యలో ప్రజలు గవర్నమెంట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారని శోభ తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం పార్టీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కమిషనర్‌కి వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి కుక్కల నివారణ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఝాన్సీ, కె.శ్రీనివాస్, నగర సహా కార్యదర్శి ఇమ్మడి వెంకటేశ్వర్లు, ధరణి కృష్ణ, ములకలపల్లి లక్ష్మీనారాయణ, సత్తార్, గోడ్డేటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# 6న మద్యం దుకాణాలు బార్, రెస్టారెంట్లు బంద్

**ఖమ్మం, మహా:** ఈ నెల 6న గణేష్ విగ్రహాల శోభయాత్ర, నిమజ్జన కార్యక్రమం వున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సెప్టెంబర్ 6 (శనివారం) మద్యం విక్రయాలను నిలిపివేయాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం  తెలిపారు. సెప్టెంబర్ 6 ఉదయం 6:00 గంటల నుండి సెప్టెంబర్ 7 ఉదయం 6:00 గంటల వరకు కమిషనరేట్ వ్యాప్తంగా



వైన్ షాపులు (మద్యం దుకాణాలు)  మద్యం సరఫరా చేసే బార్ %డ% రెస్టారెంట్లు, క్లబ్‌లు, హెూటళ్ళు మూసివేయాలని ఆదేశించారు. గణేష్ విగ్రహాల నిమజ్జనాన్ని పురస్కారించుకొని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకుండా ప్రశాంత వాతావరణంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించేందుకు మద్యం దుకాణాలు బంద్ చేస్తున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమించి ఎవరైనా మద్యం దుకాణాలు ఓపెన్ చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. నిబంధనలు పాటిస్తూ శాంతియుతంగా  గణేష్ నిమజ్జనం కార్యక్రమం జరిగేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ



**ఖమ్మం,మహా:** నిబద్ధతతో పనిచేస్తేనే వ్యవస్థ మనుగడ సాధ్యమవుతుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో ఉత్తీర్ణులైన గ్రామ పాలన అధికారులతో కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ గురువారం సమావేశం నిర్వహించి, ఆప్షన్ ఫారం లను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో ఉన్న 299 క్లస్టర్ లలో రెవెన్యూ పరిపాలన పటిష్టతకు ప్రభుత్వం గ్రామ పాలన అధికారుల నియామకానికి నిర్ణయం తీసుకుందని, ఇటీవల నిర్వహించిన పరీక్షలో 253 మంది ఉత్తీర్ణత సాధించారని, వీరిలో 240 మంది లోకల్, 13 మంది నాన్ లోకల్ ఉన్నారని తెలిపారు. 3 సంవత్సరాల తర్వాత మళ్లీ సొంత ఇంటికి వచ్చినట్లు రెవెన్యూ శాఖకు గ్రామ పాలన అధికారుల రూపంలో విఆర్ఓ, విఆర్ఏలు రావడం జరుగుతుందని అన్నారు. గతంలో గ్రామీణ ప్రాంతం నుంచి సీసీఎల్ఏ వరకు రెవెన్యూ వ్యవస్థ పటిష్టంగా ఉండేదని, ఎప్పటికప్పుడు నియతకాల నివేదికలు సమర్పించాల్సి ఉండేదని అన్నారు. రెవెన్యూ వ్యవస్థ గ్రామీణ ప్రాంతం నుంచి మరోసారి బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం గుర్తించిందని అన్నారు. వరదల వంటి విపత్కర సమయంలో కూడా రెవెన్యూ వ్యవస్థ తరపున గ్రామీణ ప్రాంతాల్లో విఆర్ఓ బాధ్యతతో పనిచేసే వారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రెవెన్యూ వ్యవస్థ నిర్వహణ బాధ్యతలు మరోసారి ప్రభుత్వం నమ్మకంతో అప్పగిస్తున్నదని, అధికారులు నిబద్ధతతో పని చేస్తేనే వ్యవస్థ మనుగడ కొనసాగుతుందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మనల్ని మనం నిరూపించుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామపాలన అధికారులకు అవసరమైన శిక్షణ కూడా అందిస్తామని అన్నారు. శుక్రవారం సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు తీసుకున్న వెంటనే 15 రోజులలో విధులలో చేరాలని అన్నారు. శుక్రవారం హైదరాబాదులో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆర్డర్ తీసుకునేందుకు జిల్లా కేంద్రం నుండి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. అనంతరం అదనపు కలెక్టర్, డి.ఆర్.ఓ. లు ఎంపికైన గ్రామపాలన అధికారులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, జిల్లా క్రీడా అధికారి/రెవెన్యూ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు మత సామరస్యానికి నిదర్శనం



**మణుగూరు, మహా:** శ్రీ వినాయక చవితి నవరాత్రులు ఉత్సవాల సందర్భంగా మణుగూరు పోలీసులు పట్టణంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా ఉండేందుకు ముస్లిం మత పెద్దలతో గురువారం సమావేశమయ్యారు. ఈ మేరకు మణుగూరు డిఎస్పి కార్యాలయంలో ముస్లిం నాయకులతో కలిసి డిఎస్పి రవీందర్ రెడ్డి, సిఐ నాగబాబు సమావేశం నిర్వహించారు. గణపతి ఉత్సవాల నేపథ్యంలో మిలాద్ ఉన్ నబి పండుగను వాయిదా వేసి, సెప్టెంబర్ 12వ తేదీ శుక్రవారం రోజున జరుపుకోవాలని డిఎస్పి కోరగా.. అందుకు ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా అంగీకరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయాన్ని డిఎస్పి రవీందర్ రెడ్డి స్వాగతించారు, రెండు మతాల పండుగలు శోభాయమానంగా, సామరస్య వాతావరణంలో జరిగేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ రెండు పండుగల వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు డిఎస్పి రవీందర్ రెడ్డి చొరవను ఇరువర్గాల పెద్దలు ప్రశంసించారు.

**అన్నదానానికి 25 కేజీల బియ్యం..**



మణుగూరు సబ్ డివిజన్ లోని కరకగూడెం మండలం చిల కల సింగారం గ్రామంలో వినాయక చవితి అన్నదానానికి కాంగ్రెస్ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ 25 కేజీల బియ్యం అందజేశారు. గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

**గణేష్ లడ్డూ కైవసం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ మోహిద్దీన్**



మణుగూరు ఆర్టీసీ డిపోలో నవరాత్రి ఉత్సవాలు ముగిసిన సందర్భంగా నిర్వహించిన వేలంపాటలో స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని ఆర్టీసీ డ్రైవర్ ఎస్.కె మోహిద్దీన్ 11,016 రూపాయలకు కైవసం చేసుకున్నారు. మత సామరస్యానికి నిదర్శనంగా లడ్డూ స్వీకరించిన మొహిద్దీన్‌ను సహచర కార్మికులు అభినందించారు.

## చిన్నారులతో మమేకమైన మువ్వా



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని 4వ వార్డు అంగన్వాడి సెంటర్‌ను టి జీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు సందర్శించారు. చిన్నారులతో ఆప్యా యంగా మమేకమై వారితో సరదాగా మాట్లాడుతూ ఆహ్లాదకర వాతావరణం నెలకొల్పారు. పిల్లలకు అందజేస్తున్న పోషకాహారంపై, బోధన విధానంపై అంగన్వాడి టీచర్‌తో వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ వేముల‌పల్లి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి-మువ్వా అభిమానులు పాల్గొని ఉత్సాహాన్ని నింపారు.

## ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన మువ్వా



**సత్తుపల్లి, మహా:** సత్తుపల్లి పట్టణంలోని మజీద్ రోడ్డులో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను టి జీఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు స్వ యంగా పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో ముచ్చటించి, వారి సమస్యలు, అవసరాలు, సౌకర్యాలు గురించి ఆరా తీశారు. ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తి అయ్యేలా అవసరమైన సహకారం అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు మాజీ కౌన్సిలర్ మట్టా ప్రసాద్, 17వ వార్డు కౌన్సిలర్ వేముల‌పల్లి మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అలాగే పొంగులేటి-మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## 48 రకాల నైవేద్యాలతో వినాయకుడికి పూజలు



**కూసుమంచి, సెప్టెంబర్ 4:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని మందులబజార్ లో గణేష్ ఉత్సవ కమిటీ భక్తులు గురువారం సెమిఅష్టోత్తర పూజ చేశారు. సీనియర్ జర్నలిస్ట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ, కమిటీ సభ్యులు..పీతల మీద కుర్చోని 48 రకాల వంటలు, పిండివంటలు, స్వీట్లు, కూరలు నైవేద్యాలతో విఘ్నేశ్వరుడికి పూజలు చేశారు. అర్చకులు చిలకమర్రి స్వామినాథ్ పూజలు చేసి ఆశీర్వదించారు. పదుల సంఖ్యలో భక్తులు పూజలో పాల్గొన్నారు. జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్ లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదానం కార్యక్రమంలో ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ ఇంటూరి శేఖర్ రావు, సంధ్య దంపతులు పాల్గొని అన్నదానం ప్రారంభించారు. మందుల బజారు గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు 1000మందికి అన్నదానం చేశారు. గ్రామం మొత్తం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, ఎల్లమ్మ దంపతులు, గాదే వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు, బెజవాడ శ్రీకాంత్, పెండ్ర ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, జి వీరబాబు, వెంకటేశ్వర్లు, ఉపేందర్, ఉప్పయ్య, హరీష్, వెంకన్న, జి. వెంకన్న, రిక్కి, రమేష్, సత్యం, గురువులు, పెద్ద గురువులు, వాడపల్లి గోపాల్, తరుణ్, చిన్న వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పీకేఓసి అధికారి లక్ష్మీపతి గౌడ్ బదిలీ



**మణుగూరు మహా :** సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలో పీకేఓసి ప్రాజెక్ట్ అధికారిగా విశిష్ట సేవలందించిన తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్ కొత్తగూడెం హెడ్ ఆఫీస్‌కి బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆపరేటర్ల ఆధ్వర్యంలో గురువారం పిఓ కార్యాలయంలో ఆత్మీయ సత్కారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపరేటర్ల నాయకులు యస్.డి నాసర్ పాషా మాట్లాడుతూ.. ఏడు సంవత్సరాలు మూడు నెలలపాటు పీకేఓసి అధికారిగా పనిచేసి లక్ష్మీపతి గౌడ్ ఏరియాలో చరిత్ర సృష్టించారని, ముఖ్యంగా కరోనా కాలంలో కార్మికులకు అవగాహన కల్పించి వారిలో మనోధైర్యం నింపారని పేర్కొన్నారు. ఉత్పత్తి, ఉత్పాదకత రంగాలలో నిబద్ధతతో కృషి చేసి, సానుకూల దృక్పథంతో ఉద్యోగులతో మమేకమై పనిచేయడం లక్ష్మీపతి గౌడ్ ప్రత్యేకతగా కొనియాడారు. సింగరేణి అధికారుల సంఘానికి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం ఆయన విశిష్ట సేవలకు నిదర్శనమని అన్నారు.

## గణనాధుని నిమజ్జనం

**పెనుబల్లి, సెప్టెంబర్ 4: మహా:** మండల పరిధిలోని మండల పాడు ఎస్సీ కాలనీలో ఏర్పాటుచేసిన గణేశుడికి గురువారం నిమజ్జన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

# నవరాత్రుల పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**పెనుబల్లి, మహా:** సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ గురువారం పెనుబల్లి మండలంలోని పలు గ్రామాల్లో గణేష్ నవరాత్రుల పూజా కార్యక్రమాలు, అన్నప్రసాద విందులో పాల్గొన్నారు. ముత్తగూడెం, కుప్పెనకుంట్ల, కారాయిగూడెం, కొత్త కారాయిగూడెం గ్రామాలలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గణేష్ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి, అన్నప్రసాదం పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో మమేకమై వారి సమస్యలు, అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంది వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, గణేష్ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చెక్కుల ప్రదానంలో ఎమ్మెల్యే పాయం




**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. గురువారం జరిగిన పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..

ఇందిరమ్మ ఇళ్ల పథకం తెలంగాణ రాష్ట్ర ప్రతిష్ఠాత్మక పథకమని, అర్హులైన పేదలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సహాయంతో ఇళ్ల నిర్మాణానికి కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ఇళ్ల మంజూరు జరుగుతాయన్నారు. అలాగే పినపాక నియోజకవర్గానికి ఇప్పటికే 3,500 ఇళ్లు మంజూరు కాగా, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కలిసి మరో వెయ్యి ఇళ్లు మంజూరు చేయించానని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మొత్తం రూ.14.80 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను 31 మంది లబ్ధిదారులకు అందజేశారు. అనంతరం ఆదర్శనగర్ భగత్ సింగ్ నగర్ బాలాజీ నగర్ ప్రాంతాలలో నెలకొల్పిన గణేష్ మండపాలలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దీంతోపాటు ముత్యాలమ్మ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపం వద్ద నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంపీవో వెంకటేశ్వరరావు, ప్రభుత్వాధికారులు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పేరినాకి నవీన్, పట్టణ అధ్యక్షులు శివ సైదులు, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దు

## డీఎస్పీ రవీందర్ రెడ్డి



**మణుగూరు, మహా :** సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో విద్యార్థిని, విద్యార్థులు సైబర్ నేరగాళ్ల వలలో పడొద్దని మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని శ్రీవిద్య కాలేజీలో విద్యార్థులకు సైబర్ క్రైమ్‌లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ రవీందర్ రెడ్డి, సీఐ నాగబాబులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల విద్యార్థులు ముఖ్యంగా మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమాజంలో జరిగే ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, పరిచయం లేని వ్యక్తులకు తాము వినియోగించే ఫోన్లు ఇవ్వకుండా జాగ్రత్త పడాలన్నారు. జిల్లాలో సైబర్ క్రైమ్‌ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులు ఉన్నారని. ఎవరు సైబర్ వలలో పడినా వెంటనే 1930 నంబర్‌కు కాల్ చేస్తే సమస్యకు త్వరిత పరిష్కారం లభిస్తుందన్నారు.

# 10న జిల్లాకు రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ రాక



**ఖమ్మం, మహా:** ఈ నెల 10 న జిల్లాకు ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ నాగరిగరి ప్రీతం రానున్నట్లు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు.గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా ఎస్సీ సెల్ కార్యవర్గ సమావేశం. బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా. జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ హాజరు అయినారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా ఎస్ సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య లు మాట్లాడుతూ ఈనెల 10 తేదీన రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ రాష్ట్ర దళిత కాంగ్రెస్ అధ్యక్షులు నాగరిగరి ప్రీతం పర్యటనను జయప్రదం చేయాలని. దళితులకు సామాజిక న్యాయం. ఆర్థిక న్యాయం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, కాంగ్రెస్ పార్టీలోనే దళితులకు అనేక విధాలుగా న్యాయం జరిగిందని పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా పరిష్కారం కానీ ఎస్సీ వర్గీకరణను సమస్య పరిష్కరించి ఎస్సీలలో అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా ఎస్సీ వర్గీకరణ చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, మాట ఇచ్చిన పార్టీ నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు.

# ఘనంగా కంచర్ల జీవన్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కూసుమంచి, మహా:** కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి జన్మదినం సందర్భంగా కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం నాయకులు సన్నిహితులు, అభిమానులు సమక్షంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. జీవన్ రెడ్డి కేక్ కట్ చేయగా, నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీడీసీ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి, సీనియర్ నాయకులు ముదిరెడ్డి కేశవరెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ వైస్ చైర్మన్ కొండపర్తి సురేష్, డైరెక్టర్ కంచర్ల సుధీర్ రెడ్డి, మల్లూర్, కనతాల నాగయ్య, శేఖర్ రెడ్డి, కొండా మహిపాల్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గోపి, జజ్జులరావుపేట గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని జీవన్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.






# ట్రాక్టర్ డ్రైవర్‌కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

**ఖమ్మం , మహా:** ఖమ్మం మంచికంటి భవనంలో ట్రాక్టర్ డ్రైవర్ యూనియన్ ఇ-475 జిల్లా మహాసభ నిర్వహించడం జరిగింది. ఈ మహాసభను ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు తుమ్మ విష్ణు మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా ట్రాక్టర్ నడుపుతూ జీవనం కొనసాగిస్తున్న డ్రైవర్లకు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఆరోగ్యరీత్యా గాని, వేతనాల దృశ్య గాని, ఎలాంటి చట్టాలను చేయడం లేదని ఆరోపించారు. తదనంతరం ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు వై విక్రం మాట్లాడుతూ ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్న డ్రైవర్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం కనీస వేతన జీవో ప్రకారం 26 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే 50 సంవత్సరాలు పైబడిన డ్రైవర్లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ట్రాన్స్పోర్ట్ యూనియన్ జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసిన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కు అనుకూలమైన చట్టాలు చేస్తూ డ్రైవర్లకు పెనాల్టీలు పెంచుతూ జైలు శిక్షలు పెంచుతూ కొత్త కొత్త చట్టాలు చేయడం జరుగుతుంది కానీ డ్రైవర్ల కోసం చేసిన చట్టాలు ఏమాత్రం లేవని వారికి సంక్షేమం కోసం చట్టాలు చేయాలని ఈ మహాసభల సందర్భంగా డిమాండ్ చేశారు.

# పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలి



**ఖమ్మం, మహా:** ఇందిరా మహిళ డైరీ లబ్ధిదారులకు స్వయం ఉపాధికి అందించే పాడి పశువుల కొనుగోలు పారదర్శకంగా జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. మధిర కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో మధిర నియోజకవర్గం లో 5 మండలాలలో పైలట్ ప్రాజెక్టు గా అమలులో భాగంగా ఇందిరా మహిళ డెయిరీ పాడి పశువుల కోనుగొలు టీం సభ్యులకు గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొని, కమిటి సభ్యులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరా మహిళా డెయిరీ కార్యక్రమంలో మొత్తం 20 వేల మంది లబ్ధిదారులకు 2 పశువుల చొప్పున 40 వేల పాడి పశువులు పంపిణీ చేయడం జరుగుతుందని, మొదటి విడత క్రింద సెప్టెంబర్ 6 నాడు పశువుల కొనుగోలు బృందాలు వెళ్లాల్సి ఉంటుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ప్రాజెక్టు ఆరంభం నుంచి కట్టుదిట్టంగా జరగాలని, ఎటువంటి అక్రమాలకు ఆస్కారం ఇవ్వవద్దని అన్నారు. పశువుల కొనుగోలు కోసం 10 బృందాలు ఏర్పాటు చేశామని, ప్రతి బృందంలో 6 మంది సభ్యులు ఉంటారని అన్నారు. పశువుల కొనుగోలులో ఎటువంటి తప్పులు జరిగినా కఠినమైన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. పారదర్శకంగా నాణ్యమైన పశువులను కొనుగోలు చేసి ప్రాజెక్టు సక్సెస్ చేసి రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. పైరవీలకు తావు లేకుండా ఆసక్తి, అనుభవం ఉన్న లబ్ధిదారులను ముందుగా ఎంపిక చేసి పశువులు అప్పగించాలని, ఎట్టి పరిస్థితుల్లో లబ్ధిదారులు పశువులు అమ్మడానికి వీలు లేదని అన్నారు. పాడి పశువుల కొనుగోలులో లబ్ధిదారులు కూడా భాగస్వామ్యం కావాలని, వారి అనుమతితోనే కొనుగోలు ఫైనల్ చేయాలని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల కొనుగోలుకు సంబంధించి డాక్యుమెంటేషన్ పక్కాగా ఉండాలని, ప్రతి పశువుకు తప్పనిసరిగా భీమా కల్పించాలని అన్నారు. పశువుల రవాణా నిబంధనల ప్రకారం జరగాలని, ఎక్కువ పశువులు ఒకే వాహనంలో రవాణా చేయరాదని అన్నారు. పాడి పశువుల ఆరోగ్య స్థితిగతులను వెటర్నరీ అధికారులు పక్కాగా పర్యవేక్షించాలని, పశువులకు అవసరమైన ఆహారం ముందుగానే సిద్ధం చేసుకోవాలని, ప్రతి పశువుకు ట్యాగ్ తప్పనిసరిగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో రీసైక్లింగ్ కు ఆస్కారం ఉండవద్దని అన్నారు. పాడి పశువులు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించిన తర్వాత జిల్లాలో ర్యాండంగా తనిఖీలు నిర్వహించి రిపోర్టు తెప్పించుకుంటానని, ఎటువంటి పొరపాట్లు జరిగిన కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు. పాడి పశువుల గ్రౌండింగ్ చేసిన తర్వాత యూసి, ఫోటో సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.



## కేంద్ర మంత్రి చంద్రశేఖర్‌ను కలిసి మంత్రి తుమ్మల

**ఖమ్మం, మహా:** ఢిల్లీ పర్యటనలో ఉన్న వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గురువారం కేంద్ర గ్రామీణాభివృద్ధి సహాయ మంత్రి చంద్రశేఖర్ పెమ్మసాని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని తండాలకు డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణం కోసం రూ. 110 కోట్ల రూపాయల మంజూరు చేయాలని విజప్తి చేశారు. అలాగే రాష్ట్రంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి సహకరించాలని కోరారు. అందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

## నిమజ్జనానికి పకడ్బందీ ఏర్పాట్లు



**కూసుమంచి, మహా:** గ్రామాల్లో కొలువైయున్న గణేష్ మండపాల్లోని విగ్రహాలు నిమజ్జనానికి అన్ని గ్రామాల్లో. సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని, ఎందుకు తగ్గట్టుగా ఏర్పాటు చేస్తున్నట్లు తహసిల్దార్ రవికుమార్ తెలిపారు. కూసుమంచి లోని తహసిల్దార్ కార్యాలయంలో గురువారం రెవెన్యూ పంచాయతీరాజ్, పోలీస్, ఇరిగేషన్ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి గణేష్ నిమజ్జన ఏర్పాట్లు తీసుకోవాల్సిన వాటిపై తహసిల్దార్ పలు సూచనలు చేశారు. గణేష్ నిమజ్జన కమిటీలు సాయంత్రం నాలుగు గంటల లోపు నిమజ్జనం చేయాలని, నిమజ్జన సమయంలో చిన్న పిల్లలు రాకుండా చూసుకోవడంతో పాటు స్థానిక చెరువుల్లో స్నానాల కోసం దిగటం వంటివి చేయరాదన్నారు. ఊరేగింపు సమయంలో రోడ్ల పైన ఉన్న విద్యుత్ వైర్లను చూసుకొని శోభాయాత్ర నిర్వహించాలని, పాలేరు రిజర్వాయర్ లో గణేష్ విగ్రహాల నిమజ్జనం నిషేధించడం జరిగిందన్నారు. కనుక ఎవ్వరు అక్కడ నిమజ్జనం చేయడానికి వీలు లేదన్నారు. గ్రామాల్లోని చెరువులు కుంటలు కూడా ఇటీవల వర్షాలకు పూర్తిగా నిండి ఉండడంతో నిమజ్జన సమయంలో కమిటీ సభ్యులు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎంపీడీవో రామచంద్రరావు, ఎస్సై నాగరాజు, కూసుమంచి పంచాయతీ సెక్రెటరీ నీరజ, ఇరిగేషన్ ఫైర్ శాఖలు సిబ్బంది కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలి: ఏఐటీయూసీ



**కూసుమంచి, మహా:** మధ్యాహ్న భోజన పథకం లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ.. గురువారం మండల విద్యాశాఖ అధికారి రామాచారి గారికి తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో, సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కార్మికులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి గుండెపొంగు మల్లేష్ మాట్లాడుతూ.. గత 12 నెలలుగా పెండింగ్ లో ఉన్న బిల్లులను, కోడిగుడ్డు బిల్లులను, అల్పాహార బిల్లులను చెల్లించకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ప్రారంభించిన రోజు నుండి వంటలు చేయడానికి ఎవరు ముందుకు రాని రోజుల్లో ధైర్యం చేసి వంట కార్మికులుగా పనిచేస్తూ.. బిల్లులు సరిగా అందకపోవటంతో కార్మికులు అప్పుల ఊబిలో కూరుకు పోతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారం కార్మికురాలకు నెలకు రూ.10,000 రూపాయల వేతనాన్ని అమలు చేసి కార్మికులకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి గ్రీన్ ఛానల్ ద్వారా బిల్లులు చెల్లించి కార్మికులకు న్యాయం చేయాలని అన్నారు. అదేవిధంగా గ్రామాలలో చిన్నాచితక కారణాలతో మరియు డ్వాక్రా సంఘాల పేరుతో కార్మికులను తొలగిస్తున్నారని దీనిని వెంటనే ఆపేయాలని అన్నారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికురాలు లావణ్య, ఉమా పాల్గొన్నారు.

## నీరజాదేవికి సిపిఎం నేతలు నివాళ్లు



**ఖమ్మం, సెప్టెంబర్ 4, మహా:** ప్రముఖ విద్యావేత్త, రిట్కైర్డ్ ప్రిన్సిపాల్ సూర్యదేవర జానకి రామారావు సతీమణి నీరజాదేవి రెండు రోజుల క్రితం విజయవాడలో అనారోగ్యంతో కూడిన వయోభారంతో మరణించారు. గురువారం ఖమ్మం, ఇందిరానగర్‌లోని వారి నివాసం నుండి హిందూ స్మశాన వాటిక వరకు అంతిమయాత్ర నిర్వహించారు. అనేకమంది సిపిఎం పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, జర్నలిస్టులు, అధ్యాపకులు, పూర్వాధ్యాపకులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆమెకు ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సంతాప సానుభూతుల్ని తెలియజేశారు.

## రక్తదానం అమూల్యం



**ఖమ్మం, మహా:** ఒక్కరి రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలు కాపాడవచ్చని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. బి. కళావతి బాయి తెలిపారు. గురువారం ముస్తఫానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వికాస తరంగిణి, రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన రక్తదాన శిబిరాన్ని ఆమె, మేయర్ పోనుకొల్లు నీరజ ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. కళావతి బాయి మాట్లాడుతూ రక్తదానం అత్యంత విలువైన దానం అని, శస్త్రచికిత్సలు, ప్రమాదాలు, రక్తహీనత, తలసేమియా, సికిల్ సెల్ వ్యాధుల చికిత్సకు రక్తం అవసరమవుతుందని చెప్పారు. క్రమం తప్పకుండా రక్తదానం చేయడం వల్ల రక్తదాతల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుందని వివరించారు.

## గోరిలపాడుతండా లో అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం గోరిలపాడుతండ గ్రామపంచాయతీ తుమ్మల తండా లో వినాయక విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని కూసుమంచి మండలం మాజీ ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ గురువారం ప్రారంభించారు. ముందుగా మాజీ ఎంపీపీ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. కమిటీ సభ్యులు శ్రీనివాస్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయతీ నాయకులు కార్యకర్తలు, యువ నాయకులు, పాల్గొన్నారు.

# మహెూన్నతమైన సేవ.. ఉపాధ్యాయ వృత్తి :మాజీ ఎంపీ నామ

## గురువులే భవిష్యత్ మార్గనిర్దేశకులు: మాజీ ఎంపీ నామ



**ఖమ్మం, మహా:** భారతదేశ మాజీ రాష్ట్రపతి, విద్యావేత్త, తత్వవేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా సెప్టెంబర్ ఐదు న దేశవ్యాప్తంగా గురుపూజోత్సవం తో పాటుగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్న తరుణాన్ని పురస్కరించుకుని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు గురువారం మీడియాకు ప్రకటన విడుదల చేశారు. తల్లిదండ్రుల తర్వాత సమాజంలో అత్యున్నత స్థానం గురువులదని, మనకు మార్గనిర్దేశం చేసే వారు గురువులేనన్నారు. ఒక మంచి గురువు తరం భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి కలిగి ఉంటారని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ గారు తన ఆలోచనలతో, తత్వబోధనలతో ప్రపంచానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. ఉపాధ్యాయ వృత్తి ఒక మహెూన్నతమైన సేవ అని మన సమాజ అభివృద్ధి, దేశ ప్రగతికి కోసం విద్యా వెలుగులు పంచుతున్న గురువులకు నామ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాసగాని గుట్ట అటవీ ప్రాంతంలో పోడు ఘర్షణ





**జూలూరుపాడు, సెప్టెంబర్ 04, (మహా):** మండల పరిధి పాపకొల్లు సెక్షన్ బి కంపార్ట్మెంట్ పరిధిలోని రాసగాని గుట్ట అటవీ ప్రాంతంలో పోడు రైతులకు ఫారెస్ట్ సిబ్బందికి మధ్య ఘర్షణ జరిగింది. పోడు రైతులు సాగు చేస్తున్న పత్తి పంటను అటవీ శాఖ సిబ్బంది పీకేయడంతో ఆగ్రహించిన రైతులు ఫారెస్ట్ సిబ్బందితో ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి, పోడు మహిళా రైతు మడవి సిగ పట్లు పట్టుకున్నారు. కాయ కష్టం చేసి, పంట కు పెట్టుబడి పెట్టి కంటికి రెప్పల కాపాడుకొని తీర చేతికందే దశకు వచ్చిన పంటను పీకడంతో రైతులు ఆగ్రహించారు. ఘటన అనంతరం బీట్ ఆఫీసర్ విజయలక్ష్మి పోడు రైతులపై ఆగస్టు 29న స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సంఘటన జరిగి వారం రోజులు గడిచిన విషయాన్ని బయటకు తెలియకుండా ఉంచడానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. ఈ విషయంపై స్థానిక ఎస్సై బి రవి గురువారం ఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. సతీష్ గడ్ నుండి వలస వచ్చి అటవీ భూమిని పోడు కొట్టి సాగు చేస్తున్నారని అట్టవిశాఖ అధికారులు తెలిపారు. సాగు చేస్తున్న గొత్తె కోయలు గత అయిదారేండ్లుగా సాగు చేస్తున్నామని, దుక్కుల దశలో అడ్డు చెప్పకుండా పంట చేతికందే దశలో పాడు చేయటం ఏంటని వాపోతున్నారు.

# 13న మధిరలో నేషనల్ లోక్ అదాలత్



**తల్లాడ, సెప్టెంబర్,, 4, (మహా ):** తల్లాడ పీఎస్ పరిధిలోని ప్రజలకు సెప్టెంబర్ 13వ తేదీన మధిర కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ ఉందని దానిని సద్వినియోగం చేసుకోవాలని తల్లాడ ఎస్సై వెంకటకృష్ణ తెలిపారు. ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని రాజి చేసుకునేందుకు సెప్టెంబర్ 13 వరకు రెండు పార్టీలు కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసును పూర్తిగా క్లోజ్ చేయబడునని వెల్లడించారు. యాక్సిడెంట్ కేసులు, కొట్టుకున్న కేసులు, చీటింగ్ కేసులు చిట్ఫండ్, భూతగాదాలు కు సంబంధించిన కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్నచిన్న దొంగతనం కేసులు తదితర వాటిని ఈ లోకదాలత్ లో రాజి చేసుకుని కేసును క్లోజ్ చేసుకునే అవకాశం ఉందనీ, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోగలరు.



# వైభవంగా దీపోత్సవం

## సాయి విహార్ అపార్ట్మెంట్లో ఘనంగా ఉత్సవాలు

**ఖమ్మం అర్బన్, మహా:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బల్లేపల్లి లోని సాయి విహార్ అపార్ట్మెంట్లో గురువారం రాత్రి దీపోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మహిళలంతా భక్తిశ్రద్ధలతో దీపాలను వెలిగించి దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు నిర్వహించే భక్తి కార్యక్రమాల్లో భాగంగా మహిళలు ప్రత్యేకంగా గణేష్ మండపం వద్ద ప్రత్యేక అలంకరణలు చేపట్టి కార్యక్రమాన్ని చేపట్టారు. సాయి విహార్ అపార్ట్మెంట్ కమిటీ అధ్యక్షులు భూక్య భాషా, గౌరవాధ్యక్షులు మండిపూడి వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి సామినేని గంగాధర్ నేతృత్వంలో కార్యక్రమాలను రూపొందించి గణేష్ నవరాత్రి ఉత్సవ కమిటీ అధ్యక్షులు మండిపూడి నరసింహారావు, ట్రెజరీ హట్కర్ బద్రు నాయక్, విగ్రహ దాత రెంటాల భరత్ కుమార్, ఉత్సవ కమిటీ సభ్యులు దేవా నాయక్, పుల్లయ్య గౌడ్, భీమా నాయక్, షాజీరావు, వంశీ, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చాలా మంచి కార్యక్రమం అపార్ట్మెంట్లో శుక్రవారం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్నీ విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు

# ఏ ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులకు రాష్ట్ర స్థాయిలో ఘన సన్మానం

**ఖమ్మం, మహా:** రాష్ట్ర స్థాయిలో ప్రతిభ ప్రదర్శించిన ఎ ఎస్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులను ఘనంగా సన్మానించారు. ఈ నెల 2వ తేదీన హైదరాబాద్‌లో యూత్ ఫెస్ట్-2025లో హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి సంబంధిత అంశాలపై తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ నిర్వహించిన క్విజ్ పోటీలలో ఖమ్మం ఎ ఎస్ ఆర్ కళాశాల విద్యార్థులు తృతీయ బహుమతి సాధించారు. ఖమ్మం జిల్లాలో గత నెలలో జరిగిన ప్రీక్విజ్‌లో ఎ ఎస్ ఆర్ కళాశాల ప్రథమ సంవత్సరం విద్యార్థులు దేవీ శ్రీ ప్రసన్న మరియు సమీర్ పాషా ప్రథమ స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. ఈ విజయంతో కళాశాల పేరు రాష్ట్ర స్థాయిలో వెలుగొందింది. విద్యార్థుల సన్మాన కార్యక్రమంలో ఖమ్మం జిల్లా హెల్త్ డిపార్ట్మెంట్ అడిషనల్ డెమో డి యం అండ్ హెచ్ ఓ డాక్టర్ పి.వెంకట రమణ, కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.





# రేలకాయలపల్లి వసతి గృహాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

**కారేపల్లి, మహా:** విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అంది ఇవ్వాలని నిత్యవసర వస్తువుల తుప్పు పట్టకుండా భద్రత కల్పించాలని పాఠశాల సిబ్బంది వార్డెన్ ఎంపీడీవో సూచనలు చేశారు.సింగరేణి మండల పరిధిలోని రేలకాయలపల్లి గిరిజన సమీకృత బాలుర వసతి గృహాన్ని స్థానిక ఎంపీడీఓ శ్రీనివాసరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా హాస్టల్ లోని నిత్యవసర వస్తువుల సరుకుల నిల్వ గదిని పరిశీలించారు. సరుకులను అభద్రతగా నిల్వ చేయడంపై హెచ్‌ఎం డి.భిక్షం (ఇన్చార్జి వార్డెన్)ను మందలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం, కూరలు రుచికరంగా లేవన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందించాలని సూచించారు.పాఠశాలలో 149 మంది విద్యార్థులు ఉండాల్సి ఉండగా 89 మంది మాత్రమే హాజరయ్యారు. ఎంపీడీఓ వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఎన్ఆర్ఆజీఎస్ టీఏ నాగేంద్రబాబు ఉన్నారు.




# ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి విస్తృత పర్యటన

## ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

**ఖమ్మం, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నియోజకవర్గంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి గురువారం విస్తృతంగా పర్యటించారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావుతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తొలుత సుజాతనగర్ లోని రైతు వేదికలో సుజాతనగర్, సింగభూపాలెం, గరీబ్ పేట, లక్ష్మీదేవి పల్లి గ్రామపంచాయతీల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆ తర్వాత.. లక్ష్మీదేవి పల్లి లోని గ్రామ పంచాయతీ కార్యాలయ భవనంపై నిర్మించిన మీటింగ్ హాల్ ను ప్రారంభించారు. లక్ష్మీదేవి పల్లి మండలం లోని అనిశెట్టిపల్లిలో అంగన్వాడి భవనాన్ని, చుంచుపల్లి మండలం ధన్ బాద్ లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇంకా..చుంచుపల్లి మండలం అంబేద్కర్ నగర్ లో గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించి, సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చుంచుపల్లి మండలం రాంపూర్ లో గ్రామపంచాయతీ కార్యాలయం, విద్యానగర్ కాల నీ బైపాస్ మార్గంలో నర్సింగ్ హాస్టల్ భవనాన్ని ప్రారంభించారు. ఇంకా.. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.

ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్నారని. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ప్రజా సంక్షేమాన్ని విస్మరించారని, కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం అందిస్తూ ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిఖ సంఖ్యలో పాల్గొన్నారు.



## మహా అన్నదాన కార్యక్రమం..

**తల్లాడ,, సెప్టెంబర్, 4. (మహా ):** తల్లాడ మండలంలోని కేశవాపురం గ్రామంలో రామాలయం వద్ద వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత ఉత్సవ కమిటీ సభ్యులు గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో ప్రజలందరూ పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామికి పూజలు చేశారు. కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాపా సుధాకర్, నాయకులు కటికి కిరణ్ కుమార్, గోవిందు శ్రీనివాసరావు హాజరు కావడంతో వారిని కమిటీ సభ్యులు శాలువాలతో సన్మానించి సత్కరించారు. అనంతరం గ్రామంలో మహా అన్నదాన కార్యక్రమంలో మహిళా భక్తులు, చిన్నారులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సాదం కృష్ణ, చిన్నంశెట్టి శ్రీకాంత్, చావా విష్ణువర్ధన్ రావు, సాదం నరేష్, పసుపులేటి రామకృష్ణ, కోలా మంగయ్య, కట్టా రామారావు, కట్టా వీరేందర్, అడపాల నాగేశ్వరావు, చుండూరి హనుమంత్, అమరం లక్ష్మయ్య, కట్టా సాయి, బోడెపుడి శ్రీనివాస్, కొంకి తిరుమలరావు, గోపాల్, ఖమ్మంపాటి హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## మల్లెలమడుగు వినాయక కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం

**అశ్వాపురం. మహా:** మల్లెలమడుగు శ్రీ మల్లికార్జున ఆలయ సమీపంలోని మెయిన్ రోడ్డులో శ్రీ వరసిద్ధి వినాయక కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని మాజీ ఎంపీపీ ముత్తినేని సుజాత గురువారం ప్రారంభించారు. ఆమె స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆమెకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు త్రిపురారి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మరియు భక్తులు పాల్గొన్నారు.



## అవార్డు అందజేసిన జయప్రకాష్ నారాయణన్

**అశ్వాపురం, మహా:** మారుమూల గిరిజన గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులను ఏకలవ్య, నవోదయ, రెసిడెన్షియల్, గురుకుల పాఠశాలల ప్రవేశాలకు తోడ్పాటునందించిన అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ దొడ్డ రమేష్ సేవల ను గుర్తించిన శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ వారు రాష్ట్రస్థాయి 2025 సంవత్సర ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురుబ్రహ్మ అవార్డుకు ఎంపిక చేశారు. బుధవారం హైదరాబాద్ లోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం లో జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమంలో లోక్ సత్తా వ్యవస్థాపకులు, విద్యావేత్త జయప్రకాష్ నారాయణన్ చేతుల మీదుగా గురుబ్రహ్మ అవార్డును దొడ్డ రమేష్ కు అందజేశారు. గురుబ్రహ్మ అవార్డును అందుకున్న దొడ్డ రమేష్ ను మండల ప్రజలు అభినందనలు తెలియజేశారు.



## తనిఖీల్లో పట్టుబడ్డ గొర్రెల దొంగలు

**కారేపల్లి, మహా:** కారేపల్లి ఇల్లందు రహదారి మార్గంలో ఓసి మూలమలుపు వద్ద వాహనాలు తనిఖీ చేయుచుండగా నలుగురు గొర్రెల దొంగలు రెండు బైకులు స్వాధీనం చేసుకొని వారిని జ్యుడీషియల్ కస్టడీకి పంపినట్లు కారేపల్లి రూరల్ సీఐ తిరుపతి రెడ్డి ఎస్సై బైరు గోపి తెలిపారు. కారేపల్లి లో గురువారం మాట్లాడుతూ వాహనాలు తనిఖీ చేయుచుండగా ఇల్లందు ఓసి గుట్ట నుండి అనుమానస్పదంగా ఒక ఆటో రెండు బైకులు రావడంతో వాటిని ఆపి తనిఖీ చేయగా ఆటోలో ఒక గొర్రెపోతు కనిపించింది. అనుమానంతో వారిని విచారించగా నలుగురు కలిసి గత కొద్ది రోజుల నుండి ఉసిరికాయలపల్లి, సీతారరంపురం, శాంతినగర్ గ్రామాలలో చుట్టుపక్కల ప్రాంతాలలో మేక పోతులు గొర్రెలు గొర్రె పోతులు కోళ్లు లను దొంగతనాలు చేసి వాటిని ఇల్లందు టేకులపల్లి ఏరియా లో గుర్తు తెలియని వ్యక్తులకు అమ్మినారు . గురువారం గొర్రెపోతును తీసుకొని అమ్ముకుందామని వెళుతుండగా ఓసీ వద్ద మేము వాహనాలు తనికి చేయుచున్న మాకు ఆటో అనుమాన స్పదంగా కనిపించగ పట్టుకున్నట్లు తెలిపారు.



## ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

**చింతకాని, మహా:** మండల పరిధిలో చింతకాని రైతు వేదిక లో మండల విద్యాశాఖ అధికారి సలాది రామారావు ఆధ్వర్యంలో ఘనంగా విద్యా వనరుల పూజోత్సవ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ సమావేశానికి ఎంఈఓ అధ్యక్షత వహించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుపూజోత్సవ వేడుకలలో మండల స్థాయిలో ఉత్తమ పనితీరు ప్రదర్శించిన ఉపాధ్యాయులను కేడర్ వారిగా సన్మానించడం జరిగింది ప్రధానోపాధ్యాయుల విభాగం నుండి సిహెచ్ శ్రీనివాసరావు హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కోదు మూరు పాఠశాల సహాయకుడు విభాగం నుండి పొత్తూరు సీతారామారావు తెలుగు జెడ్పిహెచ్ఎస్ చింతకాని ఎస్ జి టి భాగంగా శ్రీమతి లక్ష్మీ పందిళ్ళపల్లి ప్రాథమిక పాఠశాల నుండి మరియు సిహెచ్ వాసు శ్రీమతి వనజ ఎస్ జి టి మరియు కేజీబీవీ నుండి మౌనిక ను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మండలంలోని అందరు ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతుల్ని ఆదుకోవాలి టీడీపీ డిమాండ్

**చింతకాని, మహా:** చింతకాని మండలం లచ్చగూడెం మరియు నేరడ గ్రామాల్లో పత్తి మరియు పెసర పూర్తిగా దెబ్బతిన్న పంటలను చింతకాని మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పొలాల్లో పరిశీలించారు.ఈ సందర్భంగా టిడిపి పార్లమెంటరీ పార్టీ అడ హగ్ కమిటీ కన్వీనర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ తుఫాన్లు భారీ వర్షాలకు కారణంగా జిల్లాలో పత్తి పెసర వేసిన రైతులు దారుణంగా దెబ్బతిన్నారని,కోతకు వచ్చిన పెసర పూర్తిగా దెబ్బ తిన్నది భోజరాలైందని వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ అధికారులు సర్వే చేసి రైతాంగానికి నష్టపరిహారం అందించాలని కోరారు.తరువాత చింతకాని మండల వ్యవసాయ అధికారి మానస కి పంట నష్టం గురించి వివరించి తక్షణమే పంటల నష్టాన్ని ప్రభుత్వానికి తెలియజేసే విధంగా కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు తేలుకుంట్ల శ్రీనివాసరావు,బోనకల్ మండల టిడిపి అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ,చింతకాని మండల టిడిపిమాజీ అధ్యక్షులు నున్న తాజుద్దీన్,ఉపాధ్యక్షులు,నన్నక రామారావు,మండల రైతు నాయకులు పెంట్యాల రామారావు, సీనియర్ నాయకులు నన్నక గోపాలరావు,గంట సత్యనారాయణ గురజాల మాధవ,తాళ్లూరు శేషయ్య ,తాళ్లూరి రాము పాల్గొన్నారు.



## జీళ్ళచెరువు గ్రామంలో అకట్టుకున్న సంకీర్తన నామం



**కూసుమంచి, మహా:** కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలోని మందుల బజార్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం వద్ద గురువారం రాత్రి భక్త భజన కమిటీ పెంద్ర అంజయ్య ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సంకీర్తన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. జీళ్ళచెరువు, గోపాలరావుపేట, చేగొమ్మ గ్రామాలకు చెందిన భజన బృందం సభ్యులు భజన చేశారు. అనేక పాటలతో సంకీర్తన చేశారు. ఇంటూరి శేఖర్ రావు, వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు సంకటి పాటలతో అలరించారు.

## హెచ్ఎంను సన్మానించిన ఉపాధ్యాయ సిబ్బంది



కారేపల్లి, మహా:విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధ్యాయులు ఉత్తమ ఫలితాల సాధనకై కృషి చేయాలని విద్యార్థుల ఉన్నత స్థానంలో ఉండేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉందని మేకల తండా ఆశ్రమ పాఠశాలప్రధానోపాధ్యాయురాలు వెంకటరమణ అన్నారు. మండల పరిధిలోని మేకల తండా ఆశ్రమ పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ సంబరాల్లో భాగంగా హెచ్ఎం ను ఉపాధ్యాయ సిబ్బంది శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ఉన్నతి కోసం హెచ్ఎం చేస్తున్న కృషిని సిబ్బంది కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.చెందిన భజన బృందం సభ్యులు భజన చేశారు. అనేక పాటలతో సంకీర్తన చేశారు. ఇంటూరి శేఖర్ రావు, గాదే వెంకటేశ్వరావు, పోటు వెంకటేశ్వర్లు సంకటి పాటలతో అలరించారు.

## సీనియర్ నాయకులు పూజారి సోమయ్య మృతి



**మణుగూరు, మహా:** సీనియర్ రాజకీయ నేత, మాజీ ఎంపీటీసీ సభ్యుడు పూజారి సోమయ్య గౌడ్ (72) బుధవారం రాత్రి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి చురుకుగా రాజకీయాల్లో పనిచేసిన ఆయన, తరువాత టిఆర్ఎస్‌లో చేరి మణుగూరు సబ్ డివిజన్ ప్రజలకు సుపరిచితులయ్యారు. సోమయ్య గౌడ్ కు ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు పూజారి రవికుమార్ పూజారి గ్రూప్స్ యజమాని గా మీడియా, యాడ్ ఏజెన్సీ వ్యాపార రంగంలో పేరుగాంచారు. రెండవ కుమారుడు పూజారి రాము పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం మృతదేహం మణుగూరుకు చేరుకోగా పలువురు రాజకీయ పార్టీ నేతలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వట్టం నారాయణ దొర, వాసిరెడ్డి చలపతి, దొబ్బల వెంకటప్పయ్య, సోమేశ్వర్ గౌడ్, పాల్వంచ రాములు, మానుకొండ రఘురాం, ముత్యం బాబు, జీవి, యార్లగడ్డ రాజా, ఎలమంచిలి పూర్ణచందర్ తదితరులు కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతూ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## ఆయిల్‌పామ్ రైతులపై రెట్టింపు రవాణా భారాలు

**ఖమ్మం, మహా:** భద్రాద్రి-ఖమ్మం జిల్లాల ఆయిల్‌పామ్ రైతులు ఇబ్బందులు మిగిల్చిన ఫ్యాక్టరీ సేకరణపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కర్మాగారాల వద్ద ఎఫ్ఎఫ్‌బీ (తాజా పంట) దించుకోవడానికి ఆరు నుంచి పన్నెండు గంటల వరకు పడుతోందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాక్టర్లకు రెట్టింపు కూలి చెల్లించాల్సి వస్తోందని, దీంతో చిన్న-మధ్య తరగతి రైతులు భారీగా నష్టపోతున్నారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో అశ్వారావుపేట జోన్ ఆయిల్‌పామ్ రైతు సంఘం నాయకులు టీజీ ఆయిల్‌ఫెడ్ ఎండీకి లేఖ రాసి సేకరణ కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి మండలంలో ఒక కేంద్రం ఉంటే రోజుకి నాలుగు-ఐదు ట్రిప్పులు చేయవచ్చని రైతు సంఘాలు సూచించాయి. దమ్మపేటలో పట్వారీగూడెం, మలకారం, ములకలపల్లి, అశ్వారావుపేటలో వినాయకపురం, వేమ్సూరులో కల్లూరుగూడెం, పెనుబల్లిలో తాకులపల్లి, అలాగే కల్లూరు, మధిర, కుసుమంచి, సింగరేణి, కమ్మపల్లి వంటి గ్రామాలను సేకరణ కేంద్రాలుగా ప్రతిపాదించారు. కేటాయింపులు పారదర్శకంగా జరగాలనీ, టెండర్ విధానంలో స్వయం సహాయక సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు (ఎఫ్‌పీఓలు), ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు (పాక్స్) ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఇప్పటికే ఉన్న వెయ్‌బ్రిడ్జిలు, మౌలిక సదుపాయాలను వినియోగిస్తే ఖర్చు తగ్గుతుందని అభిప్రాయపడ్డారు.

# గ్రామస్థాయికి చేరిన రెవెన్యూ విప్లవం

**ఖమ్మం, మహా:** ప్రజాస్వామ్యంలో ఇచ్చిన హామీని నెరవేర్చడం ఒక ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన కర్తవ్యం. ముఖ్యంగా ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు కేవలం రాజకీయ పద్ధతులుగా కాకుండా, పాలనలో నిజాయితీకి, ప్రజల నమ్మకానికి కొలమానాలుగా నిలుస్తాయి. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రధాన హామీలలో ఒకటి గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలను అందించడం. భూమి సంబంధిత సమస్యలు, సర్వేలు, రిజిస్ట్రేషన్లు, వివాద పరిష్కారాలు వంటి కీలక అంశాలు ఎన్నాళ్లుగానో గ్రామీణ ప్రజలకు తలనొప్పిగా మారాయి. ఈ సమస్యలకు సమగ్ర పరిష్కారం చూపించేందుకు, గ్రామ పర్యవేక్షణాధికారుల (జీపీవోల) నియామకంతో పాటు సర్వే విభాగాన్ని బలోపేతం చేయడం వంటి కీలక నిర్ణయాలు తీసుకోవడం రాష్ట్ర ప్రభుత్వ పెద్ద అడుగుగా చెప్పుకోవాలి. ఇటీవల వరకూ గ్రామీణ ప్రజలు రిజిస్ట్రేషన్లు, పట్టుపత్రాలు, భూ వివాదాల పరిష్కారం వంటి అంశాల కోసం జిల్లా కేంద్రాలు, రెవెన్యూ కార్యాలయాలు, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు చుట్టూ తిరగాల్సి వచ్చేది. రైతులు తమ భూముల రికార్డులు సరిచేయించుకోవడానికి నెలల తరబడి వేచి చూడాల్సి వచ్చేది. సర్టిఫికెట్లు పొందడంలో ఆలస్యం, అవినీతి, మధ్యవర్తుల ప్రవర్తన కారణంగా అనేక సమస్యలు ఎదురయ్యాయి. ఈ నేపథ్యంలో, గ్రామస్థాయిలోనే రెవెన్యూ సేవలను అందించాలన్న సంకల్పంతో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఒక విప్లవాత్మకమైన మార్పు అని చెప్పాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 5వ తేదీన హైటెక్స్‌లో 5,106 జీపీవోలకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఇది కేవలం ఒక నియామక ప్రక్రియ మాత్రమే కాదు, తెలంగాణ గ్రామ పాలనలో ఒక కొత్త యుగానికి నాంది కూడా. భూమి సమస్యలు, రిజిస్ట్రేషన్లు, సర్టిఫికెట్లు, పంటల బీమా క్లెయిమ్లు వంటి అన్ని సేవలు గ్రామం దగ్గర్లోనే లభిస్తే ప్రజలకు సమయం, డబ్బు రెండూ ఆదా అవుతాయి. అంతేకాకుండా, ప్రజలు పాలనను నేరుగా అనుభవించే అవకాశమూ ఉంటుంది. జీపీవో నియామకాలతో పాటు, లైసెన్స్ సర్వేయర్లను నియమించడం, రిజిస్ట్రేషన్ సమయంలో మ్యాప్ తప్పనిసరి చేయడం, డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ ట్రాకింగ్, పబ్లిక్ గ్రీవెన్స్ పోర్టల్స్ ఏర్పాటు వంటి చర్యలు పారదర్శకతను పెంచుతాయి. ఇవన్నీ కలిపి చూసినప్పుడు, గ్రామ ప్రజల జీవన స్థాయిని మార్చగల సమగ్ర ప్రణాళికగా ఇది నిలుస్తుందని చెప్పవచ్చు. రాష్ట్రంలో గతంలో సర్వే వ్యవస్థ నిర్లక్ష్యం కారణంగా అనేక సమస్యలు వచ్చాయి. తప్పు మ్యాపులు, రిజిస్ట్రేషన్‌లో అవకతవకలు, భూమి వివాదాలు పెరిగిపోయాయి. ఇప్పుడు కొత్తగా లైసెన్స్ పొందిన సర్వేయర్లు, అధునాతన టెక్నాలజీతో మ్యాపింగ్, జియో-రెఫరెన్సింగ్, డిజిటలైజేషన్ చేయడం వల్ల ఖచ్చితమైన రికార్డులు అందుబాటులోకి రానున్నాయి. ఇది రైతులకే కాకుండా సాధారణ పౌరులకు కూడా ఎంతో ఉపయోగపడుతుంది. ప్రభుత్వం శిక్షణ ప్రమాణాలను కూడా అత్యున్నత స్థాయిలో అమలు చేయాలని నిర్ణయించింది. 40 రోజుల అప్రెంటిస్ శిక్షణ, ఫీల్డ్ ఇంటర్న్‌షిప్, తుది అర్హత పరీక్షలు తప్పనిసరి చేయడం ద్వారా జీపీవోలు వృత్తిపరమైన నైపుణ్యంతో సేవలందించగలరు. అలాగే సర్వేయర్లను రీ-సర్టిఫికేషన్ చేయడం ద్వారా నాణ్యతా ప్రమాణాలు నిర్ధారించబడతాయి. ఈ సమగ్ర ప్రణాళికలో అవినీతి నియంత్రణకూ ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. స్థానిక స్థాయిలో రాజకీయ ప్రభావం లేకుండా పారదర్శకంగా నియామకాలు చేయడం, ప్రతి ఆరు నెలలకు ఒకసారి కలెక్టర్ స్థాయిలో ఆడిట్ చేయించడం, డిజిటల్ రికార్డింగ్, ఆన్‌లైన్ ట్రాకింగ్ విధానాలు అవినీతిని తగ్గిస్తాయి. అంతేకాకుండా, లింగ సమన్వయం కోసం మహిళలకు ప్రత్యేక క్వాటా ఇవ్వడం ద్వారా గ్రామ పాలనలో స్త్రీల పాత్రను బలోపేతం చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాలు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీని నెరవేర్చడమే కాకుండా, పాలనలో స్థిరత్వాన్ని, పారదర్శకతను తీసుకురావడంలో కీలక పాత్ర పోషించనున్నాయి. గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలు అందుబాటులోకి రావడం వల్ల రైతులకు, పేదలకు, సాధారణ పౌరులకు తక్షణ లాభాలు చేకూరతాయి. అయితే, ఈ వ్యవస్థ విజయవంతం కావడానికి శిక్షణ నాణ్యత, సాంకేతికత వినియోగం, డిజిటల్ సమన్వయం, ఆడిట్ వ్యవస్థ వంటి అంశాలు సక్రమంగా అమలు కావాలి. అప్పుడే ఇది కేవలం రాజకీయ హామీగా కాకుండా, గ్రామ ప్రజల జీవితాలను మార్చగల సమగ్ర సంస్కరణగా నిలుస్తుంది.

### గ్రామ స్థాయిలో రెవెన్యూ సంస్కరణలు

తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు నుంచే రెవెన్యూ సేవల పట్ల ప్రజల్లో అసంతృప్తి ఉండేది. భూముల రికార్డులు సరిగా ఉండకపోవడం, పాస్‌బుక్‌లలో లోపాలు, ఆదాయ ధ్రువీకరణలో ఆలస్యం, పేదలకు సంక్షేమ పథకాల లబ్ధి అందకపోవడం వంటి సమస్యలు ఎన్నో గ్రామీణ కుటుంబాలను ఇబ్బందులకు గురి చేసేవి. ముఖ్యంగా కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ లేకపోవడం వల్ల చదువు, ఉద్యోగ అవకాశాలు కోల్పోయిన అనేక ఉదాహరణలు ఉన్నాయి. రాష్ట్ర ఏర్పడిన తర్వాత "ధరణి పోర్టల్" వంటి సంస్కరణలు తీసుకొచ్చినా, ఇంకా గ్రామ స్థాయిలో ప్రజలకు ప్రత్యక్ష సౌకర్యం కల్పించే విధానం లోపించింది. ఈ లోటును పూడ్చేందుకే గ్రామ రెవెన్యూ అధికారులు అనే కొత్త స్థాయి సృష్టించడం జరిగింది.

### ప్రజల సమస్యలకు పరిష్కారం

ఒక రైతు తన భూమి రికార్డుల్లో సవరణ చేయించుకోవాలంటే ఇంతవరకు మండల కార్యాలయానికి వెళ్లి వారాల తరబడి తిరగాల్సి వచ్చేది. ఇప్పుడు గ్రామ స్థాయిలో జీపీవో ఉండటం వలన, అతను తన సమస్యను తక్షణమే చెప్పి, రికార్డు సవరణ త్వరగా చేయించుకోవచ్చు. విద్యార్థులు ఆదాయ ధ్రువీకరణ కోసం, కుల ధ్రువీకరణ కోసం పడే శ్రమ తగ్గిపోతుంది. వృద్ధులు, కూలీలు, చిన్న వ్యాపారులు పింఛన్లు, రేషన్ కార్డులు, లబ్ధి పథకాలకు కావలసిన పత్రాలను తమ గ్రామంలోనే పొందగలరు.

### ప్రభుత్వ దృఢసంకల్పం

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచారం-పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, "గ్రామస్థాయిలో రెవెన్యూ సేవలు అందించడం మా పాలనలో ఒక మైలురాయి. ఇది కేవలం ఎన్నికల హామీ మాత్రమే కాదు, గ్రామీణ సమాజానికి మేమిచ్చిన వాగ్దానం నెరవేర్చడమే" అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా సెప్టెంబర్ 5న నియామక పత్రాలు అందజేస్తానని ప్రకటించారు. ఇది పాలనలో కొత్త అధ్యాయం అని ఆయన స్పష్టం చేశారు.

09

FOLLOW: @ANNTELUGU

5-9-2025

WWW. EPAPER.MAHAADAILY.COM

భద్రాద్రి కొత్తగూడెం

మహా పత్రిక

ANN తెలుగు

# గణేష్ నిమజ్జనానికి అంతా రెడీ

**ఖమ్మం, మహా:** గణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లతో పాటు ట్రాఫిక్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. ట్రాఫిక్ ఆంక్షల నేపథ్యంలో (సెప్టెంబర్–06) శనివారం నాడు వాహనదారులు గణేష్ నిమజ్జనం, శోభాయాత్ర జరిగే రూట్లు కాకుండా ప్రత్యామ్నాయ మార్గాలు ఎంచుకోవాలని సూచించారు. వినాయక విగ్రహాల నిమజ్జనం సందర్భంగా జిల్లా పోలీస్, రెవిన్యూ, మున్సిపల్ , ఆర్ అండ్ బి , వైద్య విధ్యుత్ శాఖల సమన్వయంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ముందస్తు రక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు . విగ్రహాల నిమజ్జనం ప్రాంతాలలో సీసీ కెమెరాలు, బారికేడ్లను ఏర్పాటు చేసి నిరంతరం పోలీస్ నిఘాలో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం డివిజన్‌లోని సుమారు ఏడు వందలు గణేష్ విగ్రహాలను రెండు ప్రాంతాలలో నిమజ్జనం చేస్తారనే అంచన వుందని తెలిపారు. సకాలంలో




నిమజ్జనం ముగిసేవిధంగా ఉత్సవ కమిటీలు చొరవ తీసుకొవాలని సూచించారు. నిమజ్జనం సమయంలో ఒక్కొక్క వాహనం వేంటా ఇద్దరని మాత్రమే లోనికి అనుమతించాలని ఆదేశించారు. అన్నివర్గాల ప్రజలు సమన్వయంతో వ్యవహరిస్తూ గణేష్ నిమజ్జనం శాంతియుత వాతావరణంలో జరిగేలా తమవంతు సహకారం అందించాలని కోరారు. శోభయాత్రలో సౌండ్ సిస్టమ్ , డిజెల , లేజర్ కిరణాలు వినియోగించడం నిషిద్ధమని తెలిపారు, వాహనాల డ్రైవర్లు మద్యం, మత్తు పానీయాలు సేవించవద్దని నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గతంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రజలు, నిర్వహులు పూర్తి సహకారం అందించారని అదే స్ఫూర్తితో పోలీసులకు సహకరించి నిమజ్జన కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. జిల్లాలో నిమజ్జనం సందర్భంగా ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావుతో పాటు సుమారు 500 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## ఖమ్మం నగరంలో గణేష్ శోభాయాత్ర కొనసాగించవలసిన మార్గాలు

1 మామిళ్లగూడెం ఏరియా గణేష్ విగ్రహాల ఊరేగింపు మయూరిసెంటర్–కిన్నెర– జిల్లా పరిషత్ సెంటర్ – చర్చి కాంపౌండ్ – ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్ కు చేరుకోవాలి.

2 ఆర్టిఏ కార్యాలయం/బ్యాంక్ కాలనీ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు ఎన్టీఆర్ సర్కిల్ – ఇల్లందు క్రాస్ రోడ్డు– జిల్లా పరిషత్ సెంటర్– చర్చి కాంపౌండ్– ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

3 రోటరీ నగర్, ఇందిరానగర్ ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు మమత ఎక్స్ రోడ్ (వి ఆర్ కె సిల్క్స్– ఇల్లందు క్రాస్ రోడ్ – జిల్లా పరిషత్ సెంటర్– చర్చి కాంపౌండ్ – ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

4 కస్బాబజార్ మరియు కమాన్‌బజార్ ప్రాంతంలో గణేష్ విగ్రహాల ఊరేగింపు చర్చి కాంపౌండ్ ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

5 గొల్లగూడెం మరియు శ్రీ నగర్ కాలనీ – లకారం ట్యాంక్ బండ్ ప్రాంతం నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు ట్యాంక్ బండ్– టాటా మోటార్స్–చెర్వుబజార్– చర్చి కాంపౌండ్– ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

6 . శ్రీరామ్‌హిల్స్, ముస్తఫానగర్ ప్రాంతం నుంచి గణేష్ విగ్రహాల ఊరేగింపు ముస్తఫానగర్– చర్చి కాంపౌండ్– ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

7. ఖమ్మం వైరా రోడ్డు ప్రాంతం గణేష్ విగ్రహాల ఊరేగింపు జిల్లా పరిషత్ సెంటర్ చెర్వుబజార్– చర్చి కాంపౌండ్– ప్రకాష్‌నగర్ మున్నేరు నిమజ్జనం పాయింట్ లేదా బొక్కలగడ్డ మున్నేరు నిమజ్జనం పాయింట్.

8 సారధినగర్ గాంధీ చౌక్ ప్రాంతం గాంధీ నుండి గణేష్ విగ్రహాల ఊరేగింపు గాంధీచౌక్– నాయుడు సిల్క్స్– పి ఎస్ ఆర్ రోడ్– గుంటిమల్లన్న – ట్రంక్ రోడ్– నయాబజార్ మున్నేరు నిమజ్జనం పాయింట్..

## ఖమ్మం రూరల్ మండలం నుండి గణేష్ విగ్రహాల నిమజ్జనం పాయింట్ మరియు వచ్చే మార్గాలు

**1. నాయుడుపేట, జలగంనగర్, పెద్ద తండా, సాయిప్రభాతనగర్, సాయి గణేష్ నగర్, సూర్య నగర్, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, ఏదులాపురం, ముత్తగూడెం, రెడ్డిపల్లి ప్రాంతములోని గణనాదుల నిమజ్జనము నాయుడుపేటవైపు ఏర్పాటు చేసిన మున్నేరు నది రాంప్ ద్వారా నిమజ్జనం చేయవలెను**

**2. రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి లోని తీర్థాల, మంగళగూడెం, మద్దివారిగూడెం, పోలిశెట్టిగూడెం, గూడూరుపాడు, తనగంపాడు, కస్న తండ, కాచిరాజుగూడెం, ఎంవి పాలెం, ఆరెకోడు, ఆరెకోడు తండ, వల్య తండ, పిట్టలవారిగూడెం, పోలే పల్లి, గోల్లపాడు ,పల్లెగూడెం గ్రామాల గణనాదులు తీర్థాల వద్ద మున్నేరులో నిమర్జనం చేయవలెను.**

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌పై రాళ్లతో దాడి

- పోడు గ్యాంగ్ రెచ్చిపోవడంతో వనంలో కలకలం
- మొక్కలు నాటితే చంపేస్తామంటూ వార్నింగ్
- అటవీ భూమి ఆక్రమణ.. అధికారులపై దాడి
- రాసగాని గుట్టలో ఐదుగురిపై పోలీసు కేసు



**జూలూరుపాడు, మహా:** జిల్లాలో పోడు ఘర్షణలు మళ్లీ తీవ్రతరం అయ్యాయి. అటవీ భూములను ఆక్రమించి సాగు చేస్తున్న గుత్తి కోయలు, అడ్డుకొనే ప్రయత్నం చేసిన అటవీ సిబ్బందిపైనే దాడి చేయడం కలకలం రేపింది. పాపకొల్లు రేంజ్‌లోని రాసగాని గుట్ట అటవీ ప్రాంతంలో ఆగస్టు 29న చోటుచేసుకున్న ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బీట్ ఆఫీసర్ ఫిర్యాదు మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. అటవీ శాఖ వివరాల ప్రకారం ఆ రోజు బీట్ ఆఫీసర్ కె. విజయలక్ష్మి, వాచర్ టి. రాము విధుల్లో ఉన్నారు. ఆ ప్రాంతంలో మొక్కలు నాటే పనులు జరుగుతున్నాయి. ఇదే సమయంలో ఎలకలోడ్డు గ్రామానికి చెందిన మడి సీతారాములు, మడి ప్రవీణ్, మడి ముత్తమ్మ అక్కడికి చేరుకొని "ఇక్కడ సాగు మాకు హక్కు.. మొక్కలు నాటడానికి వీల్లేదు" అంటూ అడ్డుకున్నారు. వాదన తీవ్రరూపం దాల్చి వారంతా బీట్ ఆఫీసర్, వాచర్‌పై దురుసుగా ప్రవర్తించారు. దీంతో సరిపెట్టుకోకపోగా, గుత్తి కోయ మహిళ మడివి హీడిమా రాయితో రెండు సార్లు విజయలక్ష్మిపై దాడి చేసి, జుట్టు పట్టుకొని లాగి కింద పడేసిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వాచర్ వీడియో తీయడానికి ప్రయత్నించగానే అందరూ వాగు దాటి పరారయ్యారని తెలిపారు. ఆపై మరో మహిళ బచ్చల నరసమ్మ కూడా అక్కడకు చేరుకొని దుర్భాషలాడుతూ, "మిమ్మల్ని చంపేస్తాం" అంటూ బెదిరించిందని బీట్ ఆఫీసర్ ఆరోపించారు. ఇంతటితో ఆగకుండా, ఆ గుంపు అటవీ భూమిలో 15 వేల రూపాయల విలువ చేసే చెట్లను నరికి పత్తి పంట సాగు చేస్తూ, అనుమతి లేకుండా ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదులో వివరించారు. విధులకు ఆటంకం కలిగించడం మాత్రమే కాకుండా, వనవిభాగ సిబ్బందిని గాయపరిచిన ఘటన చుట్టుపక్కల అటవీ ప్రాంతాల్లో కలకలం రేపింది. ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై బి. రవి మడి సీతారాములు, ప్రవీణ్, ముత్తమ్మ, హీడిమా, నరసమ్మలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ సంఘటనతో వనవిభాగంలో ఉద్రిక్తత నెలకొన్నది. అటవీ అధికారులను అడ్డుకుంటే కఠిన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు హెచ్చరించినా, గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి దాడులు తరచూ పునరావృతం కావడం చర్చనీయాంశంగా మారింది.







మహా పత్రిక
ANN తెలుగు

# నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి



**ఖమ్మం,మహా:** ఖమ్మం వ్యవసాయ మార్కెట్ ను మోడల్ మార్కెట్ గా చేపట్టిన పునఃనిర్మాణ అభివృద్ధి పనులు నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, రైతులకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ పునఃనిర్మాణం చేపట్టిన ఆధునిక నిర్మాణ పనులను అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు. కలెక్టర్ వ్యవసాయ మార్కెట్ పరిసరాలలో తిరుగుతూ పనుల పురోగతిని మార్కెట్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనులకు సంబంధించి మ్యాప్ లను పరిశీలించి, చేపట్టాల్సిన పనులపై పలు సూచనలు చేశారు. రైతుల కష్టాలను దృష్టిలో పెట్టుకొని వారికి కావాలసిన సౌకర్యాల ఏర్పాట్లలో ఏలాంటి రాజీ పడవద్దని కలెక్టర్ స్పష్టంగా ఆదేశించారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**కారేపల్లి , మహా:** సింగరేణి మండలంలో ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి జయరాజ్ ఆధ్వర్యంలో గురువారం కారేపల్లి లో గల స్థానిక ప్రాథమిక పాఠశాల యందు శుక్రవారం జరగనున్న ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా చిత్రలేఖనం ఏకపాత్రాభినయం కవిత లు పాటల పోటీలను నిర్వహించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారుఉపాధ్యాయులకు నిర్వహించిన వివిధ పోటీలలో విజేతలు:పాటల పోటీ– ప్రథమ బహుమతి:శ్యామల,కారేపల్లి.కవితల పోటీ– ప్రథమ బహుమతి:పద్మ, కోమట్ల గూడెం. చిత్రలేఖనం – ప్రథమ బహుమతి: రామకోటి, విశ్వనాథపల్లి. ఏకపాత్రాభినయం –ప్రథమ బహుమతి:. శ్రీనివాస్ రావు, పోలంపల్లి గేట్ తండా గెలుపొందగా విజేతలకు బహుమతులు అందజేశారు.. అదేవిధంగా సింగరేణి మండలం లో పనిచేసి ప్రమోషన్ పై వెళ్లిన ఉపాధ్యాయులకు ఈ సందర్భంగా సన్మానించారు.

# జాబ్ క్యాలెండర్‌లను అమలు చేయాలి




**కారేపల్లి, మహా:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరం లోపు 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్లు,జాబ్ క్యాలెండర్,నెలకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావోస్తున్న అమలు చేయడం లేదని,జిల్లాలో మాదారం డోలమైట్,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించాలని యువతకు ఉద్యోగ అవకాశాలను కల్పించాలని డి.వై.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు చింతల.రమేష్ డిమాండ్ చేశాడు.స్థానిక కారేపల్లి మండల కేంద్రంలో సినిమా హాల్ సెంటర్ లో డి.వై.ఎఫ్.ఐ కారేపల్లి మండల కార్యదర్శి ఆదేర్ల.వినయ్ అధ్యక్షతన కారేపల్లి మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికిముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ మోడీ ప్రభుత్వం,రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిరుద్యోగులకు యువతకూ ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలం చెందాయని ఆరోపించారు.ఆగస్టు 31న ఖమ్మంలో జరిగిన డి.వై.ఎఫ్.ఐ ఖమ్మం జిల్లా మహాసభలలో నిరుద్యోగుల,యువత,విద్యార్థుల సమస్యలపై అనేక తీర్మానాలు చేశామని, మహాసభల జయప్రదానికై సహకరించిన ప్రతి ఒక్కరికి డి.వై.ఎఫ్.ఐ జిల్లా కమిటీ తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ మండల నాయకులు ఆదేర్ల. రమేష్, మెట్టెగనపుల.సాంబ, గజ్జెల.సంపత్, చినుముల.కమలాకర్, ధబడం.పవన్ పాల్గొన్నారు.

# గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో ఘనంగా టీచర్స్ డే



కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ బో పాఠశాలలో గరువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్, అకడమిక్ డైరెక్టర్ మహ్మద్ ఇంతియాజ్ అహ్మద్ తొలత తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయురాలు కుమారి మేడంకు ఘనంగా సన్మానించి గురువు పట్లకు తమకు ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాడెంట్ మహ్మద్ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ.. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని అన్నారు. మనిషి పుట్టినప్పటి నుంచి మరణించేదాకా ప్రతి అడుగులోనూ, ప్రతిక్షణంలోనూ అతను ఏదో కొత్త విషయాన్ని నేర్చుకుంటూనే ఉంటాడు. అతడు నేర్చుకునే ప్రతి అంశం వెనుక గుప్తంగా ఒక గురువు దాక్కునే ఉంటాడన్నారు.

# వరద నష్టపరిహారం వెంటనే ఇవ్వండి

- కేంద్రం తక్షణ సాయం కోరిన తెలంగాణ
- అమిత్ షా దృష్టికి ?5,018 కోట్ల నష్టం వివరాలు
- గత ఏడాది పెండింగ్ నిధులు రూ.11,713 కోట్లు ఇవ్వండి
- మొత్తం రూ.16,732 కోట్లు విడుదల చేయాలని రాష్ట్ర విజ్ఞప్తి
- అమిత్ షా ను కలిసిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి, వ్యవసాయ మంత్రి తుమ్మల



**ఖమ్మం, మహా:** కేంద్రం తక్షణ సాయం చేయాలని తెలంగాణ ప్రభుత్వ బృందం కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వద్ద వినతి పెట్టింది. ఇటీవల కురిసిన విపరీత వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పంట, ఆస్తి, మౌలిక వసతులు దెబ్బతిన్నాయని, ప్రాణనష్టం సంభవించిందని వివరించింది. మొత్తం రూ.5,018 కోట్ల నష్టం అంచనా వేయగా, గతేడాది ఖమ్మం సహా పలు జిల్లాల కోసం కోరిన రూ.11,713 కోట్లు కూడా పెండింగ్‌లో ఉన్నాయని గుర్తుచేసి – మొత్తం రూ.16,732 కోట్లు తక్షణమే విడుదల చేయాలని విజ్ఞప్తి చేసింది. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర ప్రత్యేక ప్రతినిధి ఏ.పీ. జితేందర్ రెడ్డి, ఉన్నతాధికారులు కలిసి గురువారం ఢిల్లీలో అమిత్ షాను కలిశారు. రాష్ట్రంలో ఆగస్టు 25–%28 మధ్య కురిసిన భారీ వర్షాలు ప్రధానంగా కామారెడ్డి, మెదక్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో విపత్తు సృష్టించాయని, వరదలతో రోడ్లు, రైల్వే ట్రాక్‌లు, విద్యుత్ వ్యవస్థలు, ఇళ్లు, పంటలు ధ్వంసమయ్యాయని వివరించారు. రాష్ట్రంలో సాధారణం కంటే 25 శాతం అధిక వర్షపాతం నమోదైందని, ఎనిమిది జిల్లాల్లో 65–95 శాతం ఎక్కువ వర్షపాతం కురిసిందని, ఫలితంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తులు దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు 22 మంది మృతి చెందారని, పశువులు, గృహాలు, పంటలు నష్టపోయాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రం అన్ని వనరులు సమీకరించి సహాయక చర్యలు చేపడుతోందని, ఏడు ఎన్డీఆర్ఎఫ్, 15 ఎస్టీఆర్ఎఫ్ బృందాలు, 100 మంది సైనికులు రక్షణా కార్యకలాపాల్లో పాల్గొంటున్నారని చెప్పారు. అయినా నష్టాల తీవ్రత అధికంగా ఉందని స్పష్టం చేశారు.

# నాలుగు సింగరేణి గనులకు 5 స్టార్ రేటింగ్ అవార్డులు




**మణుగూరు, మహా:** పర్యావరణహిత చర్యలు, కార్మిక సంక్షేమం, సౌకర్యాల కల్పనలో ప్రతిభ చూపిన సింగరేణి సంస్థకు జాతీయస్థాయిలో గుర్తింపు లభించింది. ఈ మేరకు ముంబయిలో గురువారం జరిగిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్ రెడ్డి చేతుల మీదుగా సింగరేణి సిఎండీ ఎన్ బలరామ్ నాలుగు గనులకు సంబంధించి 5 స్టార్ రేటింగ్ అవార్డులను స్వీకరించారు. ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యం గురువారం సాయంత్రం ఓ ప్రకటన విడుదల చేసింది. ఫైవ్ స్టార్ రేటింగ్ సాధించిన గనులు రామగుండం- 3 ఏరియాలో ఆర్ జి ఓసి–1 ఎక్స్ టెన్షన్, ఇల్లందు ఏరియాలో జె కె–5 ఓసి, శ్రీరాంపూర్ ఏరియాలో ఆర్కే–6 భూగర్భ గని, ఆర్కే న్యూటెక్ గనులు ఉన్నాయి. ప్రతీ ఏడాది కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా అత్యుత్తమ గనులకు స్టార్ రేటింగ్ ఇస్తూ అవార్డులను ప్రదానం చేస్తుంది. మొత్తం 84 అంశాల ఆధారంగా గనుల పనితీరు, రక్షణ చర్యలు, సౌకర్యాలు, పర్యావరణ పరిరక్షణ, సంక్షేమ కార్యక్రమాలను పరిశీలక బృందం పరిశీలిస్తుందనీ, 100 మార్కుల్లో 91కి పైగా సాధించిన గనులకు 5 స్టార్ రేటింగ్ ఇస్తారని ప్రకటనలో పేర్కొన్నారు. ఈసారి సింగరేణి నాలుగు గనులు 5 స్టార్ రేటింగ్ అందుకోవడంపట్ల అధికారులు కార్మిక సంఘాల నేతలు కార్మికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అదనంగా 14 గనులు 80 నుండి 90 మార్కులు సాధించి 4 స్టార్ రేటింగ్ పొందగా, 20 గనులు 3 స్టార్ రేటింగ్ అందుకున్నాయి. గతంలో కొన్ని గనులు 2 స్టార్ రేటింగ్ మాత్రమే సాధించినా, ఈసారి అన్ని గనులు త్రీ స్టార్ రేటింగ్ పొందడం గర్వకారణంగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఎండీ ఎన్ బలరామ్ మాట్లాడుతూ గనుల యాజమాన్యాలు, కార్మికులు చక్కని పనితీరు ప్రదర్శించినందుకు హర్షం వ్యక్తం చేశారని. మరిన్ని గనులు భవిష్యత్తులో 5 స్టార్ రేటింగ్ సాధించాలని పిలుపునిచ్చారని తెలిపింది.